పెన్షన్ పంపిణీ పరిశీలన

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలో వాలంటీర్లు పెన్షన్ పంపిణీ తీరును ఎంపీడీఓ సాంబశివరావు పరిశీలించారు. బుధవారం మండలంలోని రాజుపాలెం, వెలంపల్లి గ్రామాల్లో పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులను వాలెంటీర్లు సరైన సమయంలో పెన్షన్ పంచుతున్నరా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ప్రతి లబ్ధిదారులకు మొదటి రోజే పెన్షన్ అందేలా చూడాలని ఆయన సూచించారు.పెన్షన్ అందించిన వెంటనే పెన్షన్ పుస్తకంలో నమోదు చేయాలని వాలెంటీర్లకు సూచించారు.ఈకార్యక్రమంలో అయన వెంట రాజుపాలెం వైసిపి నాయకులు వరప్రసాద్ మరికొందరు నాయకులు వున్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

ద్వివాంగులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండలంలోని కల్లూరు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మరియు దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఆశీస్సులతో వైఎస్సార్ పార్టీ మండల నాయకుడు రాష్ట్ర మత్స్యకారుల సలహా సంఘం మాజీ అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో బుధవారం దివాంగులకు మూడు చక్రాల సైకిల్ పంపిణీ చేశారు. సైదా మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వము అనేక నూతన పథకాలను ప్రవేశపెట్టి ప్రజలు మన్ననలు పొందిన ఏకైక పార్టీని ప్రజలు వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్సార్ పార్టీనే ఎన్నిక కాబడతాడన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం కన్వీనర్ నక్క చిన్న వెంకటేశ్వర్లు నక్క అంజనేయులు పోలబోయిన పెద్దయ్య పి యు పి స్కూల్ చైర్మన్ గా చిన్న బుల్లి కొండయ్య స్కూల్ చైర్మన్ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నూతన తారు రోడ్డును ప్రారంభించిన ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-తర్లుపాడు : మార్కాపురం నియోజకవర్గంలోని తర్లుపాడు మండలం గోరు గుంతల పాడు నుండి సూరేపల్లి, కేతగుడిపి మరియు తుమ్మల చెరువు నుండి చెన్నారెడ్డిపల్లి వరకు 7కోట్ల 19 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన తారు రోడ్డును శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డితో కలసి చెన్నారెడ్డిపల్లిలో ప్రారంభించిన పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ ఇందిరా హనుమారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు,సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దూదేకుల పెద్ద మస్తాన్ కలుజువ్వలపాడు సర్పంచ్ శిఖామని, గొల్లపల్లి సర్పంచ్ ఎక్కంటి రామిరెడ్డి, సీతా నాగుల వరం సర్పంచ్ తాటికొండ ఆంజనేయులు, మిర్జెపేట సర్పంచ్ దర్బాసుల మస్తానయ్య, మీర్జెపేట ఎంపీటీసి దేవిరెడ్డి పార్వతి రమేష్‌రెడ్డి, కుందురు శ్రీకాంత్ రెడ్డి కోప్షన్ అక్బర్ వలి, మండలంలోని వైస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

40 శాతం రాయితీపై రైతులకు శెనగ విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర-మద్దిపూడి : రైతులకు 40 శాతం రాయితీపై సెనగ విత్తనాలు పంపిణీ చేయటానికి సిద్ధంగా ఉన్నామని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ వెంకటేష్ తెలిపారు. తొలిత ఆయన మండలంలోని కాకర్ల షిమట రైతు భరోసా కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో సెనగ వేయదలచిన రైతులు రైతు భరోసా కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేయించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు సెనగ జేవి రకం 80 రూపాయలు ఉండగా రైతులకు కేవలం 32 రూపాయల 40 పైసలకే లభిస్తుందని తెలిపారు.

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని బుధవారం ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్ష తన నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎంపీపీ గాయం సావిత్రి చేతుల మీదుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఒంగోలు పట్టణం ఏడీఈ గాయం వినయ్ కుమార్ రెడ్డి, గాయం ఈశ్వరమ్మ, ఎంపీడీవో జీవీ. కృష్ణారావు, సర్పంచ్ కత్తి రాజారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించడంలో పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని వెలిగండ్ల ఎమ్మార్వో ఎన్ వాసు అన్నారు. బుధవారం మండలంలోని వెలిగండ్ల తాహసిల్దార్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్స వంను నవంబరు 1వ తేదీగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఖరారు చేసింది. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్‌గా మారింది. 2014 జూన్ 2న రాష్ట్రం విడిపోయి పూర్వపు ఆంధ్రరాష్ట్ర అవతరణ అయిన అక్టోబర్ 1న మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన నవంబర్ 1న మాత్రమే అవతరణ దినోత్సవాన్ని జరపాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించి పాత సాంప్రదాయాన్నే పాటిస్తుంది. ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయి కొత్తగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం నవంబర్ ఒకటిన ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో విఆర్వోలు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 8న విద్యాసంస్థల బంద్

- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తాం,
- ఛత్తీస్ ఘడ్ ప్రైవేటీకరణ వ్యతిరేకం అంటూ అమిత్ షా ధ్వంద వైఖరిని ఖండించండి

పోస్టరును విడుదల చేస్తున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు : కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ పిలుపు నిచ్చారు. స్థానిక ఒంగోలు లోని మల్లయ్య లింగం భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధానకార్యదర్శి శివారెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధన కార్యదర్శి రాజశేఖర్, ఏఐఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవ దాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబర్ 8వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కి పిలుపునిచ్చారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఫ్యాక్టరీ అనుబంధంగా గనులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యం చేస్తామన్నారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో కడపలో ఉక్కు పరిశ్రమ ను ఏర్పాటు చేస్తామని, విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తద్వారా ఈ ప్రాంతంలో కరువు, వలసలు, ఆత్మహత్యలు తగ్గుతాయని తెలిపారు. ఇప్పటికీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఒకసారి చంద్రబాబు నాయుడు గారు ఒకసారి ఇప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి రెండుసార్లు శంకుస్థాపనలకే పరిమితమయ్యారే తప్ప ఇప్పటి వరకు ఒక ఇటుక కూడా పెట్టలేదని వారు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పెద్దలు నిద్ర నటిస్తున్నారని రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. కేసుల భయంతో మోడీ ముందు మోకరిల్లుతున్నారని వారు అన్నారు. రాష్ట్ర విభజన హామీలలో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం కేంద్రం ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతకి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్య మాలు నిర్వహిస్తామని తెలిపారు. నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పేజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్ కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రాకేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కాశీరాజు, జోసెఫ్, యాసిన్ పాల్గొన్నారు.

భవన నిర్మాణాలు..సంబంధిత శాఖలకు అప్పగించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రభుత్వ ప్రాధాన్య భవన నిర్మాణాలు పూర్తయిన వెంటనే సంబంధిత శాఖలకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రకాశం భవనంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఈ నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా పంచాయతీరాజ్ ఈ.ఈ.లు, డి.ఈ.లు, ఏ.ఈ.లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్య భవనాలైన సచివాలయాలు, ఆర్.బి.కె.లు, హెల్త్ క్లినిక్లను నిర్దేశించిన గడువులోగా కచ్చితంగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలలో ప్రతి 15 రోజులకు స్పష్టమైన పురోగతి కనిపించాలన్నారు. నిర్మాణాల పురోగతి తెలిసేలా ఫోటోలు తీసి పంపాలని ఆయన చెప్పారు. ఈ విషయంపై డి.ఈ.లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించిన చోటకు ఈ.ఈ.లు వెళ్లి, సమస్యను పరిష్కరించి నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నిర్మాణాల పురోగతిలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రీ శౌర్య మన్ పటేల్, పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

నికర జలాల సాధనకు 3న మార్కాపురంలో జిల్లా సదస్సు

సీపీఐ మండల కార్యదర్శి జి పి రామారావు

విశాలాంధ్ర-కనిగిరి : కృష్ణాజిల్లాల పూనః పంపిణీ పై కేంద్ర ప్రభుత్వం గజిట్ నోటిఫికేషన్, ప్రకాశం జిల్లా భవిష్యత్తు, పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు నికర జలాల సాధన, నిర్వాసితుల సమస్యలపై పరిష్కారానికి నవంబర్ 3న మార్కాపురంలోని పూల సుబ్బయ్య భవన్‌లో జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జి.పి.రామారావు పిలుపు నిచ్చారు. బుధవారం కనిగిరి దర్శి చెంచయ్య భవన్‌లో సీపీఐ నాయకులతో కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి బచావత్ ట్రిబ్యునల్ 811 టీఎంసీల కృష్ణానది జలాలను కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలను కేటాయించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2 తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణజలాల నీటి వివాదం సృష్టించి రానున్న తెలంగాణ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలని కుట్ర పూరితమైన నిర్ణయాన్ని మోడీ సర్కార్ చేసిందన్నారు. అదే జరిగితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని అందులో మన ప్రకాశం జిల్లాకు వెలిగొండ ప్రాజెక్టుకు నీరు అందదన్నారు. నాగార్జున సాగర్ ఆయకట్టు కింద భాగంలో ఉన్న మన జిల్లాకు నీరు వచ్చే పరిస్థితి లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే పరిస్థితుల్లో లేకపోగా తెలంగాణ ప్రభుత్వంతో లాలూచీపడినట్లు అర్థమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అందులోనూ మన ప్రకాశం జిల్లాను రక్షించుకోవాల్సిన దక్షిణం అవసరం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, మీరావలి, కాసిం వలి, పుట్టా సుబ్బారావు, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

జిల్లా సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఈ నెల 3న మార్కాపురంలో జరుగు జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి శ్రీనివాస్ అన్నారు. త్రిపురాంతకం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణాజలాల పునఃపంపిణీపై కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్, ప్రకాశం జిల్లా భవిషత్, పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ నికర జలాల పంపిణీ, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికై ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 3న మార్కాపురం పట్టణంలోని పులసుబ్బయ్య భవనంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర విబజన సమయంలో ఆంధ్ర 512 టీయంసీలు, తెలంగాణకు 299 టీయంసీలు నీటిని కేటాయించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా నీటి వివా దం సృష్టించి రానున్న తెలంగాణ ఎన్ని కలలో రాజకీయ లబ్ది పొందా లని కుట్రా పూరిత నిర్ణయం మోడీ సర్కార్ చేసిందని అయన అన్నారు. అదే జరిగితే అంధ్రాకు తీవ్ర నష్టం వాటిల్లు తుందన్నారు. దీనివల్ల ప్రకాశం జిల్లాకు ప్రాణ ప్రదాయని అయిన పులసూబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ నీరుండవన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా సెల్ చైర్మన్ తులసీ రెడ్డి, రాయలసీమ నీటి పారుదల రంగ నిపుణులు దశరథ్ రామిరెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే నారాయణ రెడ్డి,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య,జిల్లా కార్యదర్శి హనీఫ్, యం యల్ నారాయణ మరికొందరు నాయకులు పాలోననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ నయీం బెగ్, యన్నేస్సి శాఖ కార్యదర్శి పవన్ కుమార్ పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు

విశాలాంధ్ర-కనిగిరి : మేలైన యాజమాన్య పద్ధతులతోనే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు ఏ.శైలజ రాణి, వి వెంకటశేషమ్మ , కనిగిరి వ్యవసాయ అధికారి పి జోష్న దేవి అన్నారు. బుధవారం కనిగిరి మండలం లోని చెర్లదిన్నె వంగపాడు రైతు భరోసా కేంద్రాల్లోని రైతు ఉత్పత్తిదారుల సంఘాల రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వరి,కంది, మినుము, శనగ, అలసంద, మిరప పంటల్లో ఆశించే తెగుళ్ళ, పురుగుల నివారణ వాటి సస్యరక్షణ చర్యల గురించి వివరించడం జరిగింది. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఉపయోగాలను వివరిం చారు. జడ్పీటిసి కస్తూరి రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవ సాయ శాఖలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిసి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు ఏ రామచంద్రారెడ్డి రైతు సంఘం నాయకులు పి సిద్దారెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు హబీబ్ జిలాని మరియు ఆసిఫా బేగం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరులోని ఆదర్శ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తూ పదోన్నతి పై వెళ్లిన జిల్లా మార్కాపురం మండలం మిట్టమీదపల్లె ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ వేణు గోపాల్, కర్నూలు జిల్లా ఆలూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాఘవలను ఘనంగా పూలమాలలతో దుస్సాల్వతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కే పూర్ణచంద్రరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. జీవితంలో మరెన్నో పదవులు అలంకరించాలని, విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేయాలని అన్నారు. ముళ్ళమురు ఆదర్శ పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా జాషువా దానియల్ జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో సాదు వెంకటేశ్వర రెడ్డి, యమలేశ్వరా చారి, లక్ష్మీనారాయణ, శ్రీవిద్య, సుజాత,తులసి, అనురాధ, గ్రేసి, అశ్విని, శివనాగేశ్వరి, శ్రీదేవి,నరసింహారావు, చాంద్ బాషా, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కర పత్రాలు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ కార్యక్ర మాన్ని యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు, గ్యారంటీ కార్యక్రమంలో బుధవారం మండలంలోని రామచంద్ర కోట గ్రామంలో నిర్వహించారు. బాండ్లు రూపంలో అందజేసిన దోర్నాల మండలంలోని 41 యూనిట్ పరిదిలో రామచంద్ర కోట గ్రామంలో 218 - 219 బూతులలో ఇంటింటికి తిరిగి, భవిష్యత్తు గ్యారంటీ బాండ్లు పంపిణీ చేయటం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక వారికి వర్తించే పథకాల గురించి వివరించటం జరిగింది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏరువ మల్లికార్జునరెడ్డి, యూనిట్ ఇన్ ఛార్జీలు, ఈదర మల్లయ్య, దొడ్డ శేషాద్రి, బూతు కన్వీనర్లు దేసు నాగేంద్రబాబు, మాల పాటి సుబ్బయ్య, ఊసిపెట్ల వెంకటే శ్వర్లు, గ్రామ నాయ కులు కర్ర తిరు పాలురెడ్డి, మున గంటి సుబ్బారాయుడు, ఆచారి, యస్ చిన్నబాబు, పాల్గొన్నారు.

यूनियन बैंक Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచ్, #249/3RT, మొదటి అంతస్తు, ఎస్.ఆర్.నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

తేది 23.02.2023 ఈ దిన పత్రికలో ప్రచురించబడిన డిమాండ్ నోటీసుకు సవరణ

పైన తెలిపిన ప్రకటనలో రుణగ్రహీత పేరు: మెస్సర్స్ ఏ-1 కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్ (బాలానగర్ శాఖ ఖాతా)కు సంబంధించి జారీ చేసిన డిమాండ్ నోటీస్ తేది 14.02.2023కు బదులుగా 15.02.2023గా దయచేసి చదువుకోగలరు. సదరు ప్రకటనలో ఎట్టి మార్పు లేదు. అధీకృత అధికారి

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

జి.డబ్ల్యు.ఓ.పి. 4/2023

బత్తుల మాధవి, భర్త చిన్న కొండ గురవయ్య, హిందూ, వయస్సు 39 సం॥రాలు, వ్యవసాయము, పులిపాడు గ్రామం, ముండ్లమూరు మండలం, ప్రకాశంజిల్లా - పిటీషనరు

Minor wards :-

1. బత్తుల వెంకట ప్రసన్న లక్ష్మి, తండ్రి చిన్న కొండ గురవయ్య, వయస్సు 16 సం॥రాలు, స్టూడెంటు.
2. బత్తుల అనురాధ, తండ్రి చిన్నకొండ గురవయ్య, వయస్సు 15 సం॥రాలు, స్టూడెంటు.

1,2 ఆర్/ఓ. పులిపాడు గ్రామం, ముండ్లమూరు మండలం, ప్రకాశంజిల్లా.

Vs

నిల్ - రెస్పాండెంట్లు

పై కేసునందు పిటీషనరు అయిన బత్తుల మాధవి తన పిల్లలు 1) బత్తుల వెంకట ప్రసన్న లక్ష్మి, 2) బత్తుల అనురాధ అనువారు మైనర్లు అయినందున వారికి గార్డియన్‌గా నియమించి పై నెంబరు జిడబ్ల్యుఓపిలోని మైనర్ల ఆస్తులను మైనరు వార్డులు అయిన బత్తుల వెంకట ప్రసన్న లక్ష్మి మరియు బత్తుల అనురాధల చదువుకోసం మరియు వారి భవిష్యత్తు కోసం పిటీషను షెడ్యూలు ఆస్తిని అమ్ముటకు అనుమతి కోరుతూ పిటీషనరు పై నెంబరు జిడబ్ల్యుఓపిని దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనా అక్షేపణలు ఉన్న యెడల పై కోర్టునందు 24-11-2023వ తేదీన మీరు స్వయంగాకాని లేదా వకీలు ద్వారాగాని హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనగలరు.

షెడ్యూలు: ప్రకాశంజిల్లా, దర్శి సబ్ రిజిస్ట్రారు ముండ్లమూరు మండలం, కెల్లంపల్లి గ్రామ పంచాయతీ, బసవపురం గ్రామం ఇలాకా

ఐటమ్ నెం.1 : సర్వే నెంబరు 97-5, విస్తీర్ణం ఎసి 0-49 సెంట్లు హద్దులు: తూర్పు : బండ్లబాట, దక్షిణం : ఐటమ్ నెం.2 (బత్తుల అనురాధ భూమి), పడమర : యిజ్జగిరి ప్రజల భూములు, ఉత్తరం : పంటకాల్వ ఈ హద్దులకు లోనైన ఎసి 0-49 సెంట్లు.

ఐటమ్ నెం.2 : సర్వే నెంబరు 97-5 విస్తీర్ణం ఎసి 0-48 1/2 సెంట్లు హద్దులు : తూర్పు : బండ్లబాట, దక్షిణం : బత్తుల అరుణ జ్యోతి భూమి, పడమర: యిజ్జగిరి ప్రజల భూములు, ఉత్తరం : ఐటమ్ నెం.1 (బత్తుల వెంకట ప్రసన్న లక్ష్మి భూమి). ఈ హద్దులకు లోనైన ఎసి 0-48 1/2 సెంట్లు.

(కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది : 24-11-2023

ఎం. సత్యనారాయణ, బి.ఎ., బి.ఎల్., అడ్వకేట్, మార్కాపురం, ప్రకాశంజిల్లా.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని సంజీరాయుని పేట గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ ఫార్మ్ పై పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బురుజుపల్లి గ్రామానికి చెందిన ఈశ్వరయ్య(34) సంజీరాయుని పేట గ్రామంలో డిష్ వైరు లాగుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ ఫార్మ్ పై పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్థిరాస్థి వేలం ప్రకటన

మహారాజశ్రీ ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

E.P.No.63/2017, O.S.No.432/2014

చల్లా వెంకటేశ్వర్లు - Decree Holder

వర్సెస్

మద్దిపూడి కొండయ్య మరియు ఇంకొకరు - Judgement Debtor

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని తేది:20.11.2023 ఉదయము గం. 10.30 ని॥ల నుండి సాయంత్రం గం. 5.00 ని॥ల లోపు ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు వద్ద కోర్టువారి ఉత్తర్వుల మేరకు పై తెలిపిన ఇ.పి.లో బాకీ వసూలు నిమిత్తం వేలం వేయబడును. షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేయు ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొని షెడ్యూలు ఆస్తిని వేలం పాడుకొనవచ్చును.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా - కనిగిరి సబ్ రిజిస్ట్రేషన్ - కనిగిరి సబ్ డివిజన్ - పెద చెర్లోపల్లి మండలం - పెద అలవలపాడు గ్రామం - సర్వే నెం. 963 - య.12-58 సెంట్లు భూమికి హద్దులు : తూర్పు: వాగు, దక్షిణం : గోవాడ ఒక్కియ్య గారి భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం : రోడ్డు.

కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం

పంగులూరి గోవిందయ్య,
డిక్రీ హోల్డర్ తరపున న్యాయవాది, ఒంగోలు.
సెల్ : 9246464964, 9848394222.
ఒంగోలు,
తేది : 01-11-2023

పేదలకు వ్యవసాయ భూముల పట్టాలు ఇవ్వాలని ధర్నా

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలుజువ్వలపాడులో వందల ఎకరాల భూకబ్జా, పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-తర్లుపాడు : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తర్లుపాడు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన పేదలు... పట్టించుకోని అధికారులు. తర్లుపాడు మండలంలో వేలాది ప్రభుత్వ భూములు గత తెలుగుదేశ ప్రభుత్వంలో, నేటి వైసిపి ప్రభుత్వంలో కబ్జా గురైన వ్యవసాయ భూముల్ని పేదలకు పట్టాలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సైదా, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు గాలి వెంకటరా మిరెడ్డి లు సంయుక్తంగా బుధవారం తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ తర్లుపాడు మండలంలోని కలుజులపాడు గ్రామం రెవెన్యూ పరిధి లో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని, ఆ భూముల్ని పేదలకు పంచ కుండా అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు వాటాలు వేసుకొని పంచుకుంటున్నారని వారు తీవ్రంగా విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ హయాంలో దేశంలోని భూమిలేని పేదలు అందరికీ ఒక కుటుంబానికి 5 ఎకరాలు చొప్పున భూ పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని షేక్ సైదా,వెంకటరామిరెడ్డి అన్నారు. పేదలందరికీ భూములు పంచే వరకు కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడుతుందని, కబ్జాదారుల కోరల నుండి వ్యవసాయ భూములు విడిపించి పేదలకు భూములు పంచేవరకు కాంగ్రెస్ పార్టీ విశ్రమించ బోదని వారన్నారు. ముఖ్యంగా అధికారులు వైకాపా నాయకులకు కొమ్ము కాస్తున్నారని, వారి అధికార దాహానికి తలొగ్గుతున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు.అందుకే పేదలకు దక్కవల సిన భూములు వందల ఎకరాలు ఆక్రమించినప్పటికీ కనీస చర్యలు తీసుకోవడానికి సైతం వెనకాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జా కోరల నుండి ప్రభుత్వ భూములను విడిపించి, అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ సుబ్బారెడ్డి కి సుమారు 100 మంది కలుజువలపాడుకు చెందిన మహిళలతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బొగ్గు వెంకట రామిరెడ్డి, షేక్ మీరావాలి, పిన్ని బోయిన కొండలు, అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, మతం గాలి లింగం, కుందూరు అల్లూరమ్మ, అన్నపురెడ్డి రాజేశ్వరి, షేక్ ఖాసింబి తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములను స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : స్వాతంత్ర్య సమరయోధుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తితో జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. బుధవారం 68వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సి.వి.ఎన్. రీడింగ్ రూమ్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎం.పి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ. ఎస్.పి. శ్రీమతి మలిక గర్గ్, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి గంగాడ సుజాతలతో కలిసి ఆయన పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రకాశం భవనంలో జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి కూడా వారు పూలమాలలు వేశారు. స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదన్నారు. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన పోరాటమే నాంది పలికిందన్నారు. ఎం.పి. మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు ద్వారా ప్రత్యేక గుర్తింపు లభించిన నవంబరు ఒకటవ తేదీనే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకుని దశాబ్దాలుగా ఉన్న సంప్రదాయాన్ని కొనసాగి స్తున్నారని అన్నారు. తెలుగు ప్రజలు సర్వతోముఖాభివృద్ధి చెందాలన్న అమరజీవి ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ

తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర కోసం అమరజీవి. ఎంపొట్టి శ్రీరాములు పోరాదారని, అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ను అన్ని

విధాల అభివృద్ధి. పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని. అన్నారు. ఈ ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఎస్పి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు పోరాట పటిమను ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఒంగోలు నగర మేయర్ మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తేవడం లోనూ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటంలోనూ పొట్టి శ్రీరాములు చేసిన కృషి సదాస్మరణీయమని కొనియాడారు. మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, పి.డి.సి.సి. బ్యాంకు చైర్మన్ వై.ఎం.ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ సందర్భంగా స్పందన హాలులో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చిన్నారి కట్ల గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం సాయంత్రం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డిలు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు తొలుత గ్రామంలో నిర్మించిన నూతన సచివాలయ భవన నిర్మాణాన్ని ప్రారంభించి అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అందరు బాగున్నారా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరించారు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు ఈ సందర్భంగా ఎంపి మా గుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పరిపాలన అందిస్తున్న మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నీరానున్న ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించి సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ఇంటి ముందరకే సంక్షేమాన్ని తీసుకొచ్చిన ఘనత జగనన్నదేనా అని మరల వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదిం చాలని కోరారు ఈ సందర్భంగా ఇంటి యజమాను లకు సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు వైకాపా మండల అధ్యక్షుడు ఎం శంకర్ రెడ్డి మాజీ ఎంపీపీ ఉడుముల రామ నారాయణరెడ్డి మాజీ సర్పంచి ఉడుముల గురువారెడ్డి నాయ కులు రేగడపల్లిసొసైటీ అధ్యక్షుడు కామసాని వెంకటేశ్వర్ రెడ్డి చిన్నారి కట్ల సర్పంచి ఎంపీటీసీ సభ్యరాలు వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తొలుత ఎంపీ ఎమ్మెల్యేలకు ఘనంగా స్వాగతం పలికి హారతులు పట్టారు.

వరి పంటపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని గడికోట రైతు భరోసా కేంద్రంలో డాక్టర్ వై.యస్.ఆర్ పొలంబడి శిక్షణా కార్యక్రమం భాగంగా బుధవారం గ్రామంలోని వరి సాగు రైతులకు పంటపై అవగాహన సదస్సును వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ప్రస్తుతం వరి పంటలో అక్కడక్కడ అగ్గి తెగులు గమనించడం జరిగిందని ఈ తెగులు నివారణకు ఐసోప్రోథయోలిన్ 40% (ఫ్యుజి వన్) ఎకరాకు 400 మి. లీ పిచికారీ చేసిన యెడల సమర్ధ వంతంగా అరికట్టవచ్చని రైతులకు తెలియజేసారు. ఈ కార్య క్రమంలో రైతు భరోసా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ రానా ప్రతాప్ నాయక్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాలను ప్రారంభించిన ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకన మిట్ల మండలంలోని తూపాడు గార్లదిన్నె చిన్నారి కట్ల గ్రామ పంచాయితీలలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాల యాల భవన నిర్మాణాలను కొనకనమిట్ల నుంచి నాగంపల్లి వరకు నిర్మించిన బి టీరోడ్డు నిర్మాణాలను బుధవారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడు ముల శ్రీనివాసులు రెడ్డి ఎంపీపీ మురళీకృష్ణ జెడ్పిటిసి సభ్యుడు అక్కిదాసు ఏడుకొండలు వైకాపా కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి మండల సచివాలయ కన్వీనర్ సూరవరము పెద్ద వెంకటరెడ్డి రేగడిపల్లి సొసైటీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్ రెడ్డి కాంట్రాక్టర్ గ్రామాల సర్పంచులు ఎంపీ టీసీ సభ్యులు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కుళాయి నిర్మాణ పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జలజీవన్ మిషన్లో భాగంగా ఇంటింటికీ కుళాయి నిర్మాణ పనులు నిర్దిష్ట గడువులోగా కచ్చితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రకాశం భవనంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జలజీవన్ మిషన్ పనుల పురోగతిపై ఈ.ఈ.లు, డి.ఈ.లు, ఏ.ఈలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే మూడు నెలలలోపు జలజీవన్ మిషన్కు సంబంధించిన అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. గత మూడు నెలలుగా ఈ నిర్మాణాలకు సంబంధించిన నిధులకు ఎటువంటి ఇబ్బందీ లేదని, కాంట్రాక్టర్లతో పనులు పూర్తి చేయించడంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఇచ్చిన లక్ష్యాలను కచ్చితంగా సాధించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్మాణాలలో పురోగతి సాధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కుళాయిలను ఇంటిలోపల ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఒక బృందంతోనే కాకుండా ఎక్కువ బృందాలతో ఈ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా క్షేత్ర స్థాయిలోని అన్ని ప్రభుత్వ భవనాలకు కుళాయిలు ఏర్పాటు చేయాల న్నారు. ఈ కుళాయి నిర్మాణాలు పూర్తయిన గ్రామాలను "హర్ ఘర్ జల్ గ్రామా లుగా ప్రకటించి సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. ఈ నిర్మా ణాలను పురోగతిలోకి తీసుకురాకుండా నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ నిర్మాణాలకు సంబం ధించిన బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసే సకాలంలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలన్నారు. తద్వారా ఈ నిర్మా ణాలు త్వరగా పూర్తి చేయడానికి అవకా శం ఉంటుందన్నా రు. తాగు నీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ఆర్. డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలి

విశాలాంధ్ర-పామూరు : అవినీతి అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో బంగాళాఖాతంలో కలపాలని టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొల్ల నరసింహారావు చౌదరి, పందిటి హరీష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, ఇర్రి కోటిరెడ్డి, ఓరిగంటి సుబ్బమ్మ, షేక్ ఖాదర్ బాషా, మోబినా మౌలాలి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు) తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సీఎస్ పురంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ,ప్రకాశం జిల్లా ఎస్‌బిసిసి సెల్, సహకారంతో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,బాల్య వివాహాలు నిరోధక కమిటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడీ కార్యకర్తలకు ఆంధ్ర ప్రదేశ్ బాల్య వివాహాల నిషేధ నియమాలు- 2023 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ కార్యదర్శి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు బాలల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాల్య వివాహాల రహిత ప్రకాశం జిల్లాగా ప్రజల భాగ్యస్వామ్యంతో అందరం కలిసి పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ కృపా వరం,ఎస్ బి సి సి సెల్ జిల్లా సభ్యులు పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు అంగనవాడి కార్యకర్తలు, ఎఎన్‌యం తదితరులు పాల్గొన్నారు.

టీసీఎస్ జాతీయస్థాయి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన శ్రీసాధన విద్యార్థులు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : సుప్రసిద్ధ బహుళజాతి సంస్థ టి.సి.యస్ దేశవ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ క్వాలిఫయర్ టెస్ట్‌లో శ్రీసాధన విద్యార్థులు పన్నెండు మంది ఉత్తీర్ణత సాధించారని శ్రీసాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. డిగ్రీ 5వ సెమిస్టర్ బి.ఎ.సి యం.పి.సి. విభాగం నుండి కటికి నాగమోక్ష, గోగు శివ, యర్రంశెట్టి తరుణ్, యం.సి.సి.యస్ విభాగం నుండి గోపాలుని శరణ్య, షేక్ సమన్, సయ్యద్ కైనా, షేక్ మౌసిన, సయ్యద్ తస్లిమా సక్రిన్ గూడ తనూజా, షేక్ షబీనా యం.యస్.సి. యస్ విభాగం నుండి షేక్ ఖదీర, గొలమారి అనిత ఈ జాతీయస్థాయి పరీక్షలో ఉత్తీర్ణులైనారని 6వ సెమిస్టర్ ముగిసేలోగా టి.సి. యస్ సంస్థ వారిని టెక్నికల్ మరియు హెచ్. ఆర్ రౌండ్ల ద్వారా వడపోత నిర్వహించి నియామక పత్రాలను అందజేస్తుందని ప్రిన్సిపల్ కె. మధుసూదన్ అన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కంతుల మధుసూదన్ తోపాటు డైరెక్టర్లు కళాశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ డి. రాజగోపాల్ రెడ్డి, ఎం.వి.కృష్ణారెడ్డి, వి.ఆర్.కె ప్రసాద్, డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, జి.యల్ రమేష్ బాబులు, హెచ్ శ్రీలక్ష్మి ఇతర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

రషీన్‌బన్‌ను విడుదల చేసిన గోద్రెజ్ ఆగ్రోవెట్

విశాలాంధ్ర-ఒంగోలు : మొక్కలు పుష్పించే దశ లో వచ్చే తెగుళ్ల నివారణ కోసం అధునాతన తెగులు నియంత్రణ ఉత్పత్తిని నిస్సాన్ కెమికల్ కార్పొరేషన్‌తో కలిసి రూపొందించింది.జి ఏ వి ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ సింగ్ యాదవ్ మాట్లాడుతూ "నిస్సాన్ కెమికల్ కార్పొరేషన్‌తో మా భాగస్వామ్యం ద్వారా, భారతీయ రైతు కుటుంబాలను ఉద్ధరించే మరియు సుసంపన్నం చేసే పరిష్కారాలను అందించటానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. మా కొత్త ఉత్పత్తి రషీన్‌బన్, తన సంపూర్ణ సామర్థ్యాన్ని అందించడానికి మిరప మొక్కలు క్రియాశీలంగా పుష్పించే దశలో వాడటానికి ప్రత్యేకంగా సిఫార్సు చేయబడింది. ఇప్పటికే ఉన్న ఉత్పత్తులైన హనబీ మరియు గ్రేసియాతో పాటు, మా పోర్ట్‌ఫోలియోలో రషీన్‌బన్‌ను చేర్చడం వల్ల మిరప పంట యొక్క మొత్తం విలువ గొలుసును అందించగలుగుతాము. గ్లోబల్ మిర్చి మార్కెట్ స్కేల్ ఎత్తుకు చేరుకో వడంలో భారతదేశం యొక్క సహకారానికి రషీన్‌బన్ విడుదల సహాయపడుతుందని మేము భావిస్తున్నాము.." అని అన్నారు. నిస్సాన్ కెమికల్ కార్పొరేషన్ (ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజ్‌కుమార్ యాదవ్, జి ఏ వి ఎల్ తో భాగస్వామ్యం గురించి తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, "ప్రపంచం లో మొట్ట మొదటిసారిగా రషీన్‌బన్ విడుదల కోసం జిఏవిఎల్ తో భాగస్వామ్యం చేసుకోవడం మరియు భారతీయులను ఉద్ధరించడానికి కంపెనీ ప్రయత్నానికి సహకరించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. వ్యవసాయ కుటుంబాలు. భారతీయ వ్యవసాయం యొక్క వృద్ధి మరియు స్థిరత్వానికి తోడ్పడేందుకు మేము చేస్తోన్న ప్రయత్నాలకు నిదర్శనం రషీన్‌బాన్. మా మునుపటి ఉత్పత్తుల మాదిరిగానే, రషీన్‌బాన్‌ను కూడా వ్యవసాయ సంఘం విస్తృతంగా స్వీకరించగలదని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు. రసం పీల్చే మరియు కాండం నమిలే రెండు రకాల చీడపీడల యొక్క విస్తృత వర్ణపటంపై ప్రభావవంతంగా ఉంటుంది, ఇది బహుళ పురుగుమందుల అవసరాన్ని తొలగిస్తుంది మరియు స్ప్రేల ఫ్రీక్వెన్సీని తగ్గిస్తుంది. అందువల్ల పుష్పించే దశలో ఉపయోగించినట్లయితే, అది మిరప రైతు యొక్క కీలకమైన ఆర్థిక భాగాన్ని రక్షించడమే కాకుండా, తరువాతి దశలలో వారికి మంచి దిగుబడికి హామీ ఇస్తుందని అన్నారు.

దళితుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-దర్శి : దర్శిమండలం కొత్తపల్లి గ్రామ ఎస్సీకాలనీలో సర్పంచ్ రామా రావుయాదవ్ అధ్యక్షతన పౌర హ క్కుల దినోత్సవసభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ బట్టు రామారావు యాదవ్ మాట్లా డుతూ కొత్తపల్లి ఎస్సీ కాలనీలోరెవెన్యూ సమస్యలు పరిష్కారం కావటం లేదని, వితంతు మహిళలకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, గ్రామంలో కొత్తగా స్తంభాలు తొమ్మిది ఏర్పాటు చెయ్యాలని సంబంధిత అధికారులకు అర్జీ ఇచ్చిన విద్యుత్ అధికారులు పట్టించుకోవటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రదళితసేన దర్శి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి గర్నెపూడి ప్రేమ్ కుమార్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక నియోజకవర్గ నాయకులు రాచపూడి మోషే మాట్లా డుతూ గతరెండునెలల నుండి మండలంలో జరుగుతున్న పౌరహక్కుల దినోత్సవ సభకు ముఖ్యమైన మండలఅధికారులు హాజరు కావడంలేదని కలెక్టర్ ఉత్తర్వులు అమలు చేస్తున్న అధికారులు దళిత ప్రోగ్రాంఅని ఈ కార్యక్రమంలో వీఆర్వో చాంద్ భాష, పంచాయతీ కార్యదర్శి ఐవీ రమణా రెడ్డి హౌసింగ్డిపార్ట్మెంట్ వర్క్ ఇన్స్పెక్టర్ కొండలు, సచివాలయం సిబ్బంది అధిక సంఖ్యలో దళితులు పాల్గొన్నారు.

తర్లుపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-తర్లుపాడు : ఈ ఏదాది వర్షాభావం వల్ల తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయని,వేసిన అన్ని రకాల పంటలు ఎండిపోయి, లక్షలాది రూపాయలు రైతుల పెట్టుబడులు భూమిలో కలిసిపోయాయని వెంటనే తర్లపాడు మండలాన్ని మరియు మార్కాపురం రెవిన్యూ డివిజన్ మొత్తాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం మరియు రైతు సంఘాల ఆధ్వర్యంలో తర్లుపాడు మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సుబ్బారెడ్డికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఎండిన పంటలను వెంటనే నమోదు చేయాలని, మిర్చికి ఎకరానికి లక్ష రూపాయలు,పత్తి, పొగాకు పంటకు 50వేల రూపాయలు కంది, మినుము, ఆముదాలు తదితర పంటలకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని యుద్ధ ప్రాతిపదిక పైన అన్ని గ్రామాలలో త్రాగునీటి సరఫరా చేయాలని, పశువులకు నీటి తొట్టెలను ఏర్పాటు చేసి పశువుల దాహార్తి తీర్చాలని, ఉచితంగా గడ్డి సరఫరా చేయాలని వెలుగొండ ప్రాజెక్టు ద్వారా కనీసం 10 టీఎంసీలు నీటిని వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తర్లపాడు మండల రైతు సంఘం కార్యదర్శి ఏరువా పాపిరెడ్డి, రైతులు జి. వీరనారాయణ, బి.శ్రీనివాస్ రెడ్డి, కే. దారపు రెడ్డి, దొడ్డ సుబ్బారెడ్డి, సిహెచ్ వెంకటేశ్వర్లు స్థానికమ్మ శ్రీనివాస్ రెడ్డి తదితరులు అర్జీ అందజేసిన వారిలో ఉన్నారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీల్లో మెడల్స్ సాధించిన పాకల విద్యార్థులు

విశాలాంధ్ర-సింగరాయకొండ : రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ జూడో పోటీల్లో పాకల విద్యార్థులు మూడుపథకాలను సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎస్ ప్రసాద్ తెలిపారు. స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీలు శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం చిగిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగగా పాకల విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో మూడు బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి హజరత్తయ్య తెలిపారు. అండర్ 14,- 36 కేజీల విభాగంలో వాయల యమున,-50 కేజీల విభాగంలో వాయల ప్రసన్నకుమార్ అండర్ -19,- 66 కేజీల విభాగంలో మామిళ్ల రాకేష్ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మెడల్స్ సాధించిన విద్యార్థులను ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

బొబ్బర తెగులుతో మిర్చి విలవిల

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల్లోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన మిర్చి తోటలకు బొబ్బర తెగులు సోకింది. పేర్లను తెగులు నుంచి కాపాడుకునేందుకు రైతులు వివిధ రకాల పురుగు మందులను పిచికారి చేసినా అదుపులోకి రాకపోవడంతో రైతులు తోటలను దున్నేస్తున్నారు. ఇప్పటికే ఎకరాకు రూ.లక్ష వరకు పెట్టుబడులు పెట్టామని చెబుతున్నారు. మరో నెల రోజుల్లో మిర్చి చేతికి అందాల్సి ఉండగా ప్రస్తుతం పోత బిందె దశలో తోటలు ఉన్నాయి. ఈ క్రమంలో బొబ్బర్ తెగులు, జెమినీ వైరస్ సోకి మిర్చి మొక్కలను కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. యర్రగొండపాలెం మండలంలోని బోయలిపల్లె, గంగపాలెం, అమాని గుడిపాడు, వీర భద్రాపురం, గురిజేపల్లి, పుల్లల చెరువు మండలంలోని పిడికిటి వారిపల్లి, చాపల మడుగు, నాయుడుపాలెం, కవల కుంట్ల, రాచకొండ, వెంకటరెడ్డి పల్లె, మర్రివేముల, ముక్కులో తదితర గ్రామాల్లో ముమ్మరంగా మిర్చి తోటలు సాగు చేశారు. ఇప్పటికే ఎకరానికి రూ. లక్షమేర పెట్టుబడి అయింది. మరో పది రోజుల్లో పూత, పిందె, కాయ వచ్చే సమయంలో ఎక్కువగా బొబ్బర తెగులు సోకింది. దీనివల్ల చెట్టు అంతా ఆకులు చట్టుకొని పూత పిందెను కొట్టి వేయటం వల్ల చెట్టు వాలిపోతోంది. దీంతో రైతులు ఆందోళన చెంది విచ్చలవిడిగా పురుగు మందులను కొడుతున్నారు. బొబ్బర తెగులు సోకిన తోటలు దిగుబడి తగ్గిపోతుందని రైతులంటున్నారు.

ఓటర్ల జాబితాలో మార్పులకు దరఖాస్తులు క్లియర్ చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పుల కోసం వచ్చిన దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబరులో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ. స్పెషల్ క్యాంపెయినుకు ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. బి.ఎల్.ఓ., ఏ.ఈ. ఆర్. ఓ. ఈ.ఆర్.ఓ. లాగిన్ల లోనూ, ఓటర్ల జాబితా అప్డేట్ కాకపోవడం వంటి కారణాల వలన జిల్లాలో మొత్తం 50,360 దర ఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఫారం-7,8లను ఈ నెల 10వ తేదీ లోపు పరిష్కరి ంచాలని స్పష్టం చేశారు. ఫారం 6 లను 15వ తేదీలోపు క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ నెల 4 మరియు 5 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ ఉన్నందున ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రచార ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చెప్పారు. స్పెషల్ క్యాంపెయిన్ రోజులలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బి.ఎల్.ఓ.లు తమ పోలింగ్ కేంద్రాలలో కచ్చితంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మైగ్రేషన్, చని పోయిన వారి ఓట్ల తొలగింపు ప్రక్రియ ఒంగోలు నియోజకవర్గంలో చాలా నెమ్మదిగా జరుగుతున్నట్లు రాజకీయ పార్టీల ప్రతినిధులు చెప్పగా, అలాంటి అంశాలపై ఈ నెల 6వ తేదీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ ప్రకటించారు. సమావేశంలో ట్రైనీ, కలెక్టర్ శ్రీ శార్య మన్ పటేల్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వై.సి.పి. మంచి దామరాజు క్రాంతి కుమార్, బి.జె.పి. నుంచి గుర్రం సత్యం, బి. రాజశేఖర్, కాంగ్రెస్ నుంచి రసూల్, టి.డి.పి. నుంచి కాలేషా బేగ్, స్వరూప్ పాల్గొన్నారు.

పవిత్ర ఖుర్‌ఆన్ కంఠస్థ పోటీలు

విశాలాంధ్ర-మార్కాపురం : యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఖురానిక్ స్టడీస్ మరియు జమాఅతె ఇస్లామి హింద్ సంయుక్తంగా నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త ఖుర్‌ఆన్ కంఠస్థ పోటీల కరపత్రాల విడుదల కార్యక్రమం బుధవారం స్థానిక చిన్న మసీదు ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జమాఅతె ఇస్లామి హింద్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు అష్రఫ్ అలీ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఖుర్‌ఆన్ కంఠస్థ పోటీలను నిర్వహిస్తున్నామని, చిన్న పిల్లల్లో బాల్యం నుండే ఆధ్యాత్మిక విలువలు పెంపొందించడానికి ఇదొక సువర్ణ అవకాశమని అన్నారు. ఈ పోటీలకు సంబంధించి మరిన్నీ వివరాలకు 9908018774,8897776046 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ పట్టణ సభ్యులు అజీజ్, నజీర్, సలీం కార్యకర్తలు మొహమ్మద్ ఖాన్, ఖాసింబాష, రఫీ, హబీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలు, స్టాంప్స్- ఫోర్జరీ కేసులపై సిట్ టీంతో సమీక్ష

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లాలో ఇప్పటివరకు నమోదైన నకిలీ డాక్యుమెంట్స్, రబ్బర్ స్టాంప్స్ మరియు ఫోర్జరీకి సంబంధించిన 30 కేసులపై ప్రత్యేక దర్యాప్తు టీం అధికారులతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా కేసుల దర్యాప్తు తీరుతెన్నులు, పురోగతి, నిందితుల అరెస్టు తదితర అంశాలపై పోలీస్ అధికారులను ఆరా తీసి, కేసుల సంబంధిత డాక్యుమెంట్స్ మరి యు సీ.డీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించి కేసుల సత్వర చేదింపుకు మరియు పరిష్కారానికి దోహదపడే పలు సూచనలు మరియు మెళకువలను తెలియ జేసారు. ఈ కేసులకు సంబంధించిన ప్రతి డాక్యుమెంట్ వెరిఫికేషన్ జరుగుతున్నదని, పలు నకిలీ డాకుమెంట్స్ ను సీజ్ చెయ్యడం జరిగిందని, ఇప్పటివరకు 29 మందిని అరెస్టు చేసినట్లు, కేసులలో దర్యాప్తు వేగవంతం చేసి, మిగిలిన నిందితులను అరెస్టు

చేసి శిక్షపడే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డీఎస్పీ డీఎస్పీ బి.మరియదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామి రెడ్డి, దర్శి డిఎస్పీ అశోక్ వర్ధన్, కనిగిరి డిఎస్పీ రామరాజు, సిట్ టీం సీఐలు పాల్గొన్నారు.

కరువు గుర్తింపులో జిల్లాకు అన్యాయం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కరువు మండలాల గుర్తింపులో జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ అనీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు పంపిన కరువు నివేదికలను పరిశీలించకుండా కంటితుడుపుగా కరువు మండలాలు ప్రకటించారన్నారు. జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు ఉంటే ఒక్క మండలం కూడా కరువు కిందకు రాకపోవడం వాస్తవాలకు విరుద్ధంగా ఉంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాలో కరువు పరిస్థితులు కనిపించలేదా? అని ప్రశ్నించారు. జిల్లాలో 32 మండ లాల్లో లోటు వర్షపాతం నమోదైతే

కరువు కిందకు రాకపోవడం ఏమిటన్నారు. వేసిన పంటలు కూడా వర్షాల్లేక ఎండుతున్నాయన్నారు. తాగునీటికి జనం తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. పశువులకు కూడా ఎక్కడా నీరు అందుబాటులో లేదన్నారు. ఖరీఫ్లో సాగు చేసిన పంటలన్నీ ఆందోళనకరంగా ఉన్నాయ న్నారు. రబీకి కరువు పరిస్థి తులు కొనసాగుతున్నాయన్నారు. రబీసాగు పశ్నార్థకంగా మారిందన్నారు. జిల్లాలో వర్షపాతం ఉన్న మండలాలను కరువు కింద ప్రకటించాలన్నారు. కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

దారపనేనిని పరామర్శించిన బాల బ్రహ్మయ్య

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఇటీవల స్వల్ప అస్వస్థకు గురై హైదరాబాదులోని సిటిజన్ కార్పొరేట్ హాస్పిటల్ నందు మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తిరిగివచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న పామూరు మండలం తిరుగళ్లదిన్నె గ్రామానికి చెందిన ప్రముఖ బిల్డర్ మల్లె బోయిన బాల బ్రహ్మయ్య బుధవారం చంద్రశేఖర్ ను పరామర్శించారు.

మృదుల గురి కొండకు మార్గం సుగమం

విశాలాంధ్ర-మర్రిపూడి : మండలంలోని ప్రసిద్ధమైన లక్ష్మీ నరసింహస్వామి కొండకు మర్రిపూడి బస్టాండ్ నుండి మృదుల గిరి కొండకు తారు రోడ్డు 10.5 కిలోమీటర్ల వేయ టానికి 8.5 కోట్లు నిధులు మంజూరు చేశారు. నిధులు మంజూరు కావటానికి కృషి చేసిన ఎంపీపీని పలువురు ప్రశంసించారు. మాజీ అధ్యక్షులు బి రమణారెడ్డి, ఈ పిచ్చిరెడ్డి, మర్రిపూడి సొసైటీ అధ్యక్షులు బి విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.